

ఈసారైనా నిఘానేత్రాలపై

దృష్టి సారించేనా...?



అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -148 ఆదివారం 24 ఆగస్టు 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## స్థానిక ఎన్నికల నిర్వహణకు

# ప్రభుత్వం ఓకే..!!

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం

తెలంగాణలో స్థానిక సమరం...

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సరికొత్త వ్యూహం!

రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లు

బిల్లు ఆమోదం ఆలస్యమవుతున్నందున ప్రత్యామ్నాయ మార్గం ఎంపిక

42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ నిశ్చయం






హైదరాబాద్, **ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, అధికార కాంగ్రెస్ పార్టీ తన తరఫున పోటీ చేసే అభ్యర్థుల్లో 42 శాతం సీట్లను బీసీ వర్గాలకు కేటాయించి ఎన్నికల బరిలోకి దిగనుంది.రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం రూపొందించిన బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఎన్నికలను ఆలస్యం చేయడం సముచితం కాదని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో, చట్టపరమైన ఆమోదం కోసం వేచి చూడకుండా పార్టీ స్థాయిలో రిజర్వేషన్లను అమలు చేసి ప్రజాతీర్పు కోరాలని నిర్ణయించింది.ఈ నిర్ణయంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే స్థానాల్లో 42 శాతం టికెట్లను బీసీ అభ్యర్థులకే కేటాయించనుంది. బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూనే, ఎన్నికల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది.గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పీఏసీ, టీపీసీసీ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహంపై చర్చించినట్లు సమాచారం.

## మాదేశ ప్రయోజనాలే

# మాకు ముఖ్యం

### ట్రంప్ ఆంక్షలపై జైశంకర్ రియాక్షన్

మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్

ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు

ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్



2లో.


## రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలి

అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన

గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని

సామాన్యుడి జీవితాన్ని స్పేస్ టెక్నాలజీ సులభతరం చేస్తోందని వెల్లడి



2లో.

## యూరియా కోసం రైతుల అగచాట్లు

క్యూలైన్లలో పడుతున్న తిప్పలు

పాలమూరులో సొమ్మసిల్లిన రైతు



హైదరాబాద్**ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** దుక్కి దున్నినప్పటి నుంచి పంట ఇంటికొచ్చేంత వరకు రైతన్నల పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. ప్రకృతి సహకరిస్తే ప్రభుత్వం సహకరించకపోవడం పట్ల అన్నదాతలు అనేక అవస్థలు పడుతున్నారు. రైతులు పంటను కాపాడుకునేందుకు అవసరమయ్యే ఎరువులకోసం పడిగాపులు కాస్తున్నారు. పలు జిల్లాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. మిగతాది 2లో...

## సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కెటిఆర్ లేఖ

హైదరాబాద్, **ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ-ఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. మిగతాది 2లో...





2లో.

## ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

అబద్దాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి

-తప్పకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా

అబద్దమనిచెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్

## బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి..

## అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్, **ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):**ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు- నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. మిగతాది 2లో...



## తక్షణం యూరియా సరఫరా చేయండి

ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ తో తుమ్మల



## 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి

మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ

మల్కాజిగిరి సమస్యలపై చర్చ

హైదరాబాద్,**ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):**బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..మిగతాది 2లో...



# తక్షణం యూరియా సరఫరా చేయండి

## ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ తో తుమ్మల




హైదరాబాద్, **ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రానికి ఆర్ఎఫ్‌సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఎఈర ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని తుమ్మల అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు ఎన్ఎఫ్సిఎల్ తెలంగాణ సేల్స్ మేనేజర్, రాజేశ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి యూరియా కొతపై వారితో చర్చించారు.

# మాదేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం



న్యూఢిల్లీ,**ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):**
రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు' అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జై శంకర్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ- ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు.
మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు- అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీ-వల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనంతరం ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

బెంగళూరు **ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):**
ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్ .. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృతదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెలరేగింది. పశ్చాతాపం వెంటాడుతుండటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు. కేవలం రెండు ప్రదేశాల్లోనే కొన్ని ఎముకలు కనిపించాయి. స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో సిట్ అధికారులకు ఫిర్యాదుదారుడైన భీమా ఆరోపణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచారణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీసులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉన్నానని అతడు పేర్కొనడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగి పోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశమంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోఫలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఒక మతిస్థిమితం లేని వ్యక్తి, అదీ ఎవరోడబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తుల మాటల ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు- చేయడం సిగ్గుచేటని సీఎంపై నిప్పులు చెరిగారు. హిందుత్వాన్ని దెబ్బతీసే విధంగా కొందరు వ్యక్తులు కావాలనే ధర్మస్థలపై నిందలు వేశారని అన్నారు.

## 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

**(మొదటి పేజీ తరువాయి)**
కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈ-టె-ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమెంట్ పక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు.అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు-ందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిఫెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60-80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉఈ సమావేశం ఏర్పాటు- చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గూర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ-, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

# రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలి

### అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

న్యూఢిల్లీ,**ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):**
భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని కొనియాడారు. "భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు.అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి" అని ఆయన వివరించారు.భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్' మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.

## బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి.. అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

**(మొదటి పేజీ తరువాయి)**
ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు- నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు- పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు- అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30-8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీ-టీ-లో -క్రై-మ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థ్రిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు- చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్పు అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిందని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చుడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు.

## సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

**(మొదటి పేజీ తరువాయి)**
అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు- ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీ-ఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు-, అవగాహన లోపంతో ఎస్-ఎస్‌ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ-÷-ర3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్‌ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు- బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ-జీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీ-ఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## యూరియా కోసం రైతుల అగచాట్లు

**(మొదటి పేజీ తరువాయి)**
కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులో ఉంచకపోవడంతో అనుక్షణం ఎరువుల రాక కోసం పడిగాపులు కాస్తున్నారు. ముఖ్యంగా యూరియా ఎరువుల కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పంపిణీ కేంద్రాల వద్ద నిద్రాహారాలు మాని క్యూలైన్లో రోజంతా నిలబడుతున్నారు. అయినా యూరియా దొరుకుతుందన్న నమ్మకం రైతులకు కలగడం లేదు. మహిళా రైతుల సైతం పనులన్నీ మానుకొని యూరియా కోసం గంటల తరబడి వేచి చూడడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నామని వాపోతున్నారు. ఇకపోతే యూరియాపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం రైతుల ప్రాణాల మీదకు తెస్తున్నది. రాత్రనక, పొద్దనక యూరియా సోకం ఆగ్రో సెంటర్ల వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్న అన్నదాతలు అనారోగ్యానికి గురవుతున్నారు. శనివారం ఉదయం మహబూబ్‌నగర్ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం వద్దకు యూరియా కోసం పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చారు. ఈ క్రమంలో ఓ రైతుకు ఫిట్స్ రావడంతో పడిపోయారు. ఆ సమయంలో అక్కడే ఉన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. స్వయంగా ఆ రైతును అంబులోకి ఎక్కించారు.

# మత్తు పదార్థాలకు యువసేవత దూరంగా ఉండాలి

## డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్.





**సత్తుపల్లి/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** మత్తు పదార్థాలకు యువసేవత దూరంగా ఉండాలని డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. శనివారం యువసేవ సమితి ఆధ్వర్యంలో డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడి కుటుంబాలు చిన్న భిన్నమైతున్నాయన్నారు. మత్తు ఒక వ్యసనంగా మారి విద్యార్థుల జీవితాలు చెడిపోతున్న దృశ్యాలు మా కల్లారా చూసాం మని. ఇలాంటి పరిస్థితిని నిర్మూలించాలనితెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే గా డాక్టర్ మట్టా రాగమయి ఎన్నిక అయినా వెంటనే సుమారు 10 నెలలపాటు పోలీస్ శాఖను అనుసంధానం చేసుకొని డ్రగ్స్ నిర్మూలించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగింది. దాని ఫలితమే సత్తుపల్లి నియోజకవర్గంలో చాలా వరకు డ్రగ్స్ వాడకం అనేది తగ్గిపోయిందన్నారు.

డ్రగ్స్ అనే సాంప్రదాయాన్ని అసలు ఆపాలి అని, అసలు డ్రగ్స్ అనేది ఎక్కడ తయారవుతుంది ఎలా వస్తుంది అనేది నిఘాపెట్టి, అది తయారయ్యే ప్లేసు వచ్చే విధానాన్ని తెలుసుకొని అక్కడ హెచ్చరికలు జారీ చేసి వారి మీద శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ దాన్ని నిర్మూలించడానికి ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి చేస్తున్నాము. విద్యార్థులు, యువకులు కూడా డ్రగ్స్ అనే దానికి దూరంగా ఉండి మీ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని మీరు ఒక ఉన్నతమైన స్థానంలో ఉంటే ఈ నియోజకవర్గ శాసనసభ్యులుగా మాకు అంతకంటే ఆనందం ఇంకేమీ ఉండదని డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఈ యొక్క ఎవేర్నెస్ ప్రోగ్రాంలో విద్యార్థులకు యువతకి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం టౌన్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, చల్లగుల నరసింహారావు, కమల్ పాషా , సత్తుపల్లి, వేంసూరు సబ్ ఇన్స్పెక్టర్లు యువ సేవ సమితి టీం నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 25న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**ఆశాలకు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని వెంటనే అమలు చేయాలి**

**బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు.**



**నర్సంపేట/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశలకు నెలకు 18000 రూపాయల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు,ఆశా ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు. లలితను కోరారునర్సంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పిపి యూనిట్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆశాలకి జాబ్ చార్ట్ లో ఉన్న పనులు కాకుండా పారితోషకం లేని పనులను చేపిస్తున్నారని సబ్ సెంటర్ డ్యూటీలు చేయాలని ఆశలను ఒత్తిడి చేస్తున్నారని సర్వేల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆశాలకు నెలనెల పారితోషకాలు రాకపోవడం వల్ల అనేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సంధ్య జమున రమా భారతి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ఇచ్చిన యూరియాలో మిగులు యూరియా చోరీ చేసింది ఎవరు...?

## -బిజెపి పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు.



**కల్లూరు/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** బిజెపి పాలిత రాష్ట్రాలకు ఇచ్చిన విధంగా తెలంగాణ రాష్ట్రానికి గత పది సంవత్సరాలుగా కేంద్రం నుంచి అందించే యూరియాలో తొమ్మిది లక్షల టన్నుల మిగులు యూరియాను చోరి చేసింది ఎవరు అని బిజెపి ఖమ్మం పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు అన్నారు. శనివారం కల్లూరు పట్టణంలో మండల బిజెపి అధ్యక్షుడు గుమ్మ రామకృష్ణ ఆధ్వర్యంలో రైతులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, బైక్ ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం నంబూరి రామలింగేశ్వర రావు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో లేని యూరియా కొరత ఇప్పుడు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం కేంద్రం నుంచి రాష్ట్రానికి ఇచ్చిన యూరియాలో వినియోగించగా మిగిలిన 9 లక్షల టన్నుల యూరియా పై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తుందని ప్రచారం నిర్వహిస్తున్న దాంట్లో వాస్తవం లేదని అన్నారు. ప్రభుత్వం కళ్ళు తెరిచి దారి మళ్లిన యూరియాను గుర్తించి,దర్యాప్తు చేసి దోషులను కఠినంగా శిక్షించి తక్షణమే రైతులకు యూరియా అందించాలని అన్నారు. సరియైన సమయంలో అందించలేక పోతే ప్రతి ఎకరాకు 25 వేల చొప్పున రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల బిజెపి నాయకులు ప్రబారి కుమిలి, శ్రీనివాస్, తుమ్మలపూడి పుల్లారావు, వెంకట్రామిరెడ్డి,అప్పారావు,పసుపులేటి సుబ్బారావు, వెంకట్రామయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఆనంది నరసింహారావు, రంగు రవి, వంగల శ్రీనివాసరావు, జరకల నాగులు, కల్లేపల్లి భీమరాజు, కృష్ణారెడ్డి, వినయ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా తో అధిక లాభాలు



**రాయపర్తి/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** నానో యూరియా వాడకం వల్ల రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని ఏవో సాయి అన్నారు. శనివారం మండలంలోని ఆరే గూడెం గ్రామంలో ఏరువాక సాగు బడి లో భాగంగా రైతులకు నానో యూరియా వాడకం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మనస్విని, మాజి సర్పంచ్ పెండ్లి సుధాకర్,ఇమ్రాన్,రైతులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనహిత పాదయాత్ర



**హుజురాబాద్/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** నేడు సాయంత్రం 4:30 గంటలకి చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఉప్పరమల్యల గ్రామం నుండి మధురానగర్ గంగాధర (వయా కురిక్యాల)వరకు టిపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ రెండో విడత జనహిత పాదయాత్ర. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ,జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ,రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ,రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ,కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు%ఁ%ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇతర ముఖ్య నేతలతో కలిసి హాజరుకానున్న కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరుకానున్నారు. కావున ఈ పాదయాత్రలో హుజురాబాద్ నియోజకవర్గ ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,బ్లాక్,మండల,పట్టణ,కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ,అన్ని అనుబంధ సంఘాల/విభాగాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు హాజరుకావాలని హుజురాబాద్ మండలం అధ్యక్షులు కొల్లూరి కిరణ్ అన్నారు.

# స్కూల్ విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ



**హుజురాబాద్/ఆగస్టు23(జర్నలిస్టు వార్త):** శనివారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు హుజురాబాద్ మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గల అప్పర్ ప్రైమరీ స్కూల్ లో చదువుతున్న 68 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ మధురమ మెమోరియల్ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరము విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ,పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పంపిణీ, టాలెంట్ టెస్టులు నిర్వహించి నగదు ప్రోత్సాహాలు అందించడం అభినందనీయమని తెలిపారు, విద్యార్థులు కూడా బాగా చదివి భవిష్యత్తులో మంచిగా స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆర్ కిరణ్ మై, సిఆర్పి మాదం రవిబాబు, ఉపాధ్యాయులు వి. తిరుపతిరెడ్డి, ఎం బిక్షపతి,బి. భవాని,సహిదా సల్మా, సిహెచ్ సౌజన్య, యాసీన్ బేగం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రమాదేవి, రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ బాబు పాల్గొన్నారు

# బ్రహ్మకుమారీస్ రక్తదాన శిబిరం.

**25 మంది యువకుల రక్తదానం.**

**ప్రారంభించిన సత్తుపల్లి ఎమ్మెల్యే.**

**రక్తదాతలకు ప్రశంసా పత్రాలు...**



**సత్తుపల్లి/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారిచే స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వివిధ కళాశాలలకు చెందిన 25 మంది యువకులు ఈ శిబిరంలో రక్తదానం చేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రక్తదాతలకు పండ్లు, ప్రశంస పత్రాలు అందజేశారు. బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ముఖ్య కార్య నిర్వాహకులు దాదీ ప్రకాష్ మణి 18వ మెమోరియల్ డే ని విశ్వ బంధుత్వ దినోత్సవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిస్ సమాజ సేవా విభాగం తరపున బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేశారు.

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయటం అంటే మరొకరికి ప్రాణదానం చేయడమేనని అభిప్రాయపడ్డారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఇటువంటి సామాజిక కార్యక్రమాలలో తన వంతు బాధ్యతగా పాల్గొనాలని సూచించారు. రక్తదానం చేసిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ చీఫ్ డాక్టర్ ఆకాష్ , ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బ్రహ్మ కుమారీస్ సేవా కేంద్రం నిర్వాహకులు బ్రహ్మ కుమారి రాధిక , జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపి, లయన్స్ క్లబ్ తరపున ధారా కృష్ణారావు , రవి , రమేష్ బ్రహ్మ కుమారీస్ సత్తుపల్లి శాఖ సభ్యులు పాల్గొన్నారు.





# శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి వితరణ



**సత్తుపల్లి/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నారాయణపురం గ్రామ వాస్తవ్యులు శీలపు రెడ్డి హరిక్రిష్ణ రెడ్డి రూ. 33,333/- విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఆలయ నిర్మాణంలో మరింత సహకరిస్తానని హరికృష్ణ రెడ్డి తెలపడంతో కమిటీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ట ఆంజనేయ స్వామి నిర్వాహకులు మల్లూరు అంకామ రాజు, పాకలపాటి శ్రీను, కమిటీ నిర్వాహకులు మేక చెన్నారెడ్డి, చల్లా రవీంద్ర రెడ్డి, పెద్దిరెడ్డి పురుషోత్తం, పెంద్ర వెంకటేశ్వర రావు, బోగ శ్రీనివాస్ రెడ్డి, చిలుకూరి ప్రసాద్ రెడ్డి, సుంకర వాసు తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం

## పారిశుద్ధ్య పనులు వెంటనే పూర్తి చేయాలి - బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్







**నర్సంపేట/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని డ్రైనేజీ వ్యవస్థ పారిశుద్ధ్య పనులు వెంటనే పూర్తి చేయాలి బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ కాటం భాస్కర్ కి నర్సంపేట పట్టణంలోని పలు వార్డులో ఉన్న సమస్యల గురించి వినతి పత్రం అందించారు. నర్సంపేట పట్టణంలో పలు వార్డులలో మిషన్ భగీరథ ద్వారా చేసినటువంటి సగం సగం పనులు ద్వారా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందన్నారు. అభివృద్ధి పేరుతో డ్రైనేజీ వ్యవస్థ మంచిగా ఉన్న దగ్గరనే దానిని కూలగొట్టి కొత్త డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేయడం జరిగింది, కొన్ని ముఖ్యమైన కూడలి లో చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ లోని నీళ్లు చెత్తాచెదారం మొత్తం కూడా రోడ్డు పైకి రావడం జరుగుతుంది,దీని ద్వారా అక్కడ ఉండే ప్రజలకు, బాటసారులకు చాలా ఇబ్బంది కరంగా మారుతున్నాయని వివరించారు. అలాంటి ప్రాంతాలలో వెంటనే డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని, ఈ వర్షాకాల సమయంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున పట్టణంలోని చాలా ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు మొత్తం అస్తవ్యస్తంగా మారడం జరిగింది, అందుకుగాను కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టి ఈ పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయించి, మురికి కాలువలను శుభ్రంగా ఉంచి బ్లీచింగ్ చేయడం వలన చాలామంది ప్రజలు సీజనల్ వ్యాధులనుండి కాపాడవచ్చని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు బాల్నే జగన్, మల్యాల సాంబమూర్తి నర్సంపేట పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్,చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కల్లూరు లో అక్రమ నిర్మాణలపై చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ కు పిర్యాదు

-అక్రమ కట్టడాలపై రిటైర్డ్ ఉద్యోగి పోరాటం.-కలెక్టర్ కు ఫిర్యాదు చెయ్యగా విచారణకు ఆదేశం.

-విచారణకు ఆదేశించిన ఆదేశాలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు.


-ఒంటరి పోరాటం ఫలించేనా..! -పుట్టగొడుగుల్ల నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు.





**కల్లూరు/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణంలో ప్రభుత్వ నియమ నిబంధనలు లేకుండా పసుమర్తి వెంకటేశ్వరావు నిర్మించిన అపార్ట్మెంట్ పై చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు రాష్ట్ర సచివాలయ మాజీ ఉన్నత అధికారి కొల్లి అశోక్ చౌదరి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్ కలెక్టర్ ఫిర్యాదు చేయడంతో ఆయన వెంటనే స్పందించి పర్సనల్ గా విజిట్ చేసి దానిపై తగిన ఆదేశాలు ఇస్తామని అన్నారు. కల్లూరులో వన్ ప్లస్ టు పర్మిషన్ తీసుకొని వన్ ప్లస్ ఫైవ్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టారని, మూడో అంతస్తు ఆపైన పెంట్ హౌస్ కు ఎటువంటి పర్మిషన్ లేదని, బిల్డింగ్ నిర్మాణం కంప్లీట్ కాకముందే మున్సిపాలిటీ అధికారులు ట్యాక్స్ ఇచ్చారని ఆరోపించారు.ఈ విషయంపై 11ఆగస్టు 2025న జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని వారం రోజులలో పూర్తి సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారని తెలిపారు. ఈ విషయంపై కల్లూరు మున్సిపల్ కమిషనర్ ను వివరణ అడుగుతుంటే ఎటువంటి సమాధానం లేదని,కల్లూరు పురపాలక కేంద్రం లో ఇది ఒకటే కాదని ఇంక 11 బిల్డింగ్ నిర్మాణాలు ఉన్నాయని మున్సిపల్ అధికారులు అన్నారని,అయినా వాటిపై ఎటువంటి చర్యలు చేపట్లేదని ఆరోపించారు. బిల్డింగ్ నిర్మాణం నందు ఏదైనా ఫైర్ యాక్సిడెంట్ జరిగినప్పుడు మనుషులు వెళ్ళటానికి అవకాశం లేకుండా బిల్డింగ్ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ అధికారులు ప్రలోభాలకు లోనై అక్రమ కట్టడాల నిర్మాణాలపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు.

ఇప్పటికైనా అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.


Senior Citizen @ 70 - D.O.B. 26-05-1954
709 526 1954
852 388 9258
chowdari.kolli@54gmail.com
Ashok Chowdari Kolli
B.Com., B.B.M., (L.L.B)
Osmania University
Life Member
Indian Red Cross Society of India
Inspecting Officer (VRS) 2006
General Administration Dept. Secretariate, Hyd.
PRESIDENT
Kolli Ramaiah Chowdari Memorial Charitable Association
REG.No.106/2008

-1-

Kalluru
23rd Aug 2025.

To,
The Sub-Collector,
Kalluru Division,
Khammam District,
Telangana State.

Respected sir,


Sub: In Kalluru main center illegal construction without prior permission, the Muncipal authorities take not action request regarding

I Ashok Chowdari kolli s/o late Madhusudana Rao, Age 72 years, Hailing From Freedom Fighters Family and I have taken volantary retirement in Combined

P.T.O

నేత్రదానం చేయండి
రక్తదానం చేయండి
MOTTO : Up Liftment of Down Trodden People
(Like- B.C. / S.C. / S.T. / Minority to Awareness of Education & Extra)

P.T.O


-2-
State in Secratariate services as Inspecting officer on 31-08-2006 after that — as N.G.O in Govt of India South India Task Force officer, this was honary only I proud of it.
One Mr Pasumarthi Venkateswarlu early Chairman of Neladri Temple and in Tiruvuru Vahini Engineering College as CHIRMAN but his activities out of the roots and they never [illegible]

# ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని వచ్చిన సైనికులకు సన్మానం.

**,బయ్యారం/ఆగస్టు24 (జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని ముస్తఫానగర్ నివాసులు బండి సురేష్ 17 , మహర్ రెజిమెంట్,షేక్.అజహర్ 321 అట్లారి రెజిమెంట్ ఇద్దరూ భారత సైనికులుగా విధుల్లో ఉన్నారు.ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని విజయవంతంగా మొదటి సారిగా స్వగ్రామం బయ్యారం విచ్చేసిన సందర్భంగా , శనివారం మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో వారికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భగా భారత సైనికులను మహబూబాబాద్ రైల్వే స్టేషన్ మేనేజర్ కనక రాజు, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ షేక్.మదార్, ఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, డోర్నకల్ హెడ్ కానిస్టేబుల్ షేక్.సైదులు సైనికులకు శాలువా కప్పి, పూల మాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆర్మీ రిటైర్డ్ సోల్జర్ సుమన్, ఖాసీం,మదార్,షమీర్, రహీం పాషా,యాకయ్య,సాజిక్ మీరా,అమర్,ఉపేందర్,సయ్యద్ పాషా, వారి మిత్రబృందం పాల్గొన్నారు.



# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలి




**రాయపర్తి/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పర్యావరణ ఉద్యమకారులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు రావుల భాస్కర్ రావు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మట్టి గణపతులను పూజించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి నుంచి తీసిన మట్టిని మళ్లీ ప్రకృతిలోనే కలిపేటట్టుగా మట్టి వినాయకులనే పూజించాలని కోరారు. సహజ సిద్ధమైన రంగులనే వాడాలని నేల నీరు కాలుష్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిదని అన్నారు.భవిష్యత్తు తరాలకు అందమైన పర్యావరణాన్ని ప్రకృతిని అందించాల్సిన అవసరం ఉందని అన్నారు.కృత్రిమ రంగుల వినాయక విగ్రహాలను చెరువులలో నిమజ్జనం చేయడం ద్వారా విషపూరితమైన రసాయనిక పదార్థాలు చెరువు నీటిలోని జీవరాసులకు,పశువులకు సాగునీరు త్రాగునీరు కలుషితం అవుతున్నాయని ఇది పర్యావరణానికి పెనుముప్పుగా మారుతుందని అన్నారు. రసాయనిక విషపూరిత ములు క్రోమియం,కార్మియం,మెగ్నీషియం నైట్రేట్లు,సల్ఫేట్లు,క్లోరైడ్స్ కార్బన్ సమ్మేళనాలు చెరువులోని చేపలను ఆ నీరు తాగిన పశువుల పాలను విషపూరితంగా మారుస్తాయని అవి తిరిగి మనిషి శరీరానికే చేరుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విగ్రహాలను పూజించే క్రమంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెన్నంపల్లి శ్రీనివాస్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సునీత,సీనియర్ ఉపాధ్యాయులు ఉప్పలయ్య, రోజా రాణి,గాదె ప్రవీణ్ రెడ్డి,దేవేందర్, వీరభద్ర శర్మ, కోలా దేవేందర్, అల్లూరి సురేందర్,శ్రీనివాస్,స్వామి,నర్సింహ,ఉమాదేవి,శోభ,అరుణ,విక్రమ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల విద్యుత్ వాడకం పై అవగాహన




**వెంసూర్/ఆగస్టు23(జర్నలిస్టు వార్త):** వేంసూరు మండల పరిధిలోని లచ్చన్న గూడెం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ గొడ్డటి అంకారావు మాట్లాడుతూ రైతులకు కెపాసిటర్ల ప్రాముఖ్యత విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యుత్ పరికరాలు మోటార్లతో పనిచేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఏవైనా సమస్యలు ఉంటే 1912 డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో పల్లె నిద్ర





**తల్లాడ/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్ర పరిధిలో కలకోడిమ, బసవపురంకుర్నవల్లి గ్రామాలలో జరిగిన పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా గ్రామంలోని కుల పెద్దలను మహిళ సంఘాలను మరియు కేంద్ర ప్రభుత్వ లాభార్దులు గ్రామంలోని రైతులను కలవడం జరిగింది ముఖ్యంగా రైతుల ఎదుర్కొంటున్న యూరియా సమస్య మరియు గ్రామంలో ఉన్నటువంటి పారిశుద్ధ్యం దోమలు నివారణ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో ఎదుర్కొన్నటువంటి సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది ఈ సమస్యల అన్నిటిని ఎంపీడీవో కి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సమస్యకన్నీటిని సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు ప్రధాన కార్యదర్శులు రాయల రమేష్ పేరిక కిరణ్ మండల జిల్లా నాయకులు సంగీతం సాయిచంద్ పులి వెంకటేశ్వర్లు ఉద్దగిరి రామారావు ఆపది వెంకటరామారావు యుద్దనపూడి శ్రీనివాస్ గురునాధం వీరేంద్ర శీలం పుల్లారెడ్డి మహేశ్వర రెడ్డి కాలసాని పుల్లారావు తాటికొండ నాగచారి కొత్తపల్లి శ్రీను చల్లా నరేష్ బత్తుల బాలకృష్ణ మరియు గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సాయిబాబా ని బిజెపి నాయకులుమర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.




**వర్ధన్నపేట/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సాయిబాబా ని శనివారం బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ చీపురు వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి ఆకోజు సాంబయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కర్క సోమిరెడ్డి బూత్ అధ్యక్షులు వేల్పుల కార్తీక్ ప్రధాన కార్యదర్శిలు సురేష్ రాకేష్ బిజెపి వర్ధన్నపేట మండల శాఖ,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ధర్మసాగర్ మండల కన్వీనర్‌గా పట్ల రమేష్

## -కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తా



**ధర్మసాగర్,ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామానికి చెందిన యువనాయకుడు పట్ల రమేష్‌ను బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ధర్మసాగర్ మండల కన్వీనర్‌గా నియమించినట్లు మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ తాటికొండ రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నియామకంతో పార్టీ బలోపేతం కాగలదని, సోషల్ మీడియా వేదికలో పార్టీ విధానాలను ప్రజలకు చేరవేయడంలో రమేష్ కీలక పాత్ర పోషిస్తాడని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పట్ల రమేష్ మాట్లాడుతూ, పార్టీ భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తానని, నాయకత్వం ఇచ్చిన బాధ్యతను నెరవేర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం ఈ పదవి రావడానికి ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన వారికీ రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

## హనుమకొండ జిల్లా జడ్జి కే .పట్టాభి రామారావు





**హనుమకొండ బ్యూరో/ ఆగస్టు23 ధర్మసాగర్ (జర్నలిస్ట్ వార్త):** చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని హనుమకొండ జిల్లా జడ్జి కే .పట్టాభి రామారావు అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ హన్మకొండ వారి ఆధ్వర్యంలో, బాల్య వివాహాల నిరోధక చట్టం. కార్యక్రమంలో భాగంగా, జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతు వేదిక మీటింగ్ హాల్లో, బాల్య వివాహాల నిరోధక చట్టం.కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసి హన్మకొండ జిల్లా జడ్జ్ కె పట్టాభి రామారావు మాట్లాడుతూ బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలు, చిన్న వయసులోనే ఆడ పిల్లలకు పెళ్ళిళ్ళు చేస్తే వారికి జన్మించే పిల్లలు మానసిక వికలాంగులుగా కుంటి, గ్రుడ్డి , మూగ పిల్లలుగా జన్మిస్తారు, ఆడ పిల్లలకు గర్భకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది, కాబట్టి బాల్య వివాహాలు అరికట్టాలంటే మనమందరం బాధ్యత కలిగి ఉండాలి. అమ్మాయికి 18 సంవత్సరములు, అబ్బాయికి 21 సంవత్సరములు పూర్తిగా నిండిన%శీ%కనే వివాహాలు జరిపించాలి, వయసు నిండకుండా పెళ్ళిళ్ళు చేస్తే బాల్య వివాహాల చట్టాల ప్రకారం లక్ష రూపాయల జరిమానా,2 సంవత్సరములు జైలు శిక్షార్హులవుతారు. కాబట్టి ఎవరైనా గ్రామాల్లో బాల్య వివాహాలు జరిపిస్తే 1098 కి మరియు 100 డయల్ కి కాల్ చేసి సమాచార%శీ% ఇవ్వాలని సందేశమిచ్చారు.ఈ కార్యక్రమానికి టిఎల్ఎస్ క్షమాదేశ్ పాండే ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ రామలింగం మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రావణ స్వాతి యం పి వో అఫ్జల్ డిప్యూటీ తహసిల్దార్ సంతోష్ కుమార్ ధర్మసాగర్ సీఐ ప్రవీణ్ ఎస్ ఐ జానిపాష , నరసింహరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జాగృతి పోలీస్ కళా బృందం వారు చేసిన నాటికలు, వారు ఆలపించిన పాటలు ప్రతి ఒక్కరిని ఆలోచింప చేసాయి. ఈ సమావేశంలో ధర్మసాగర్ పోలీస్ ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ ఆఫీసర్స్ మరియు కళా బృందం ఇంచార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి సభ్యులు, హెడ్ కానిస్టేబుల్స్ ,విలియమ్,వెంకటేశ్వర్లు, రత్నయ్య, పిసిలు పూల్ సింగ్,హోమ్ గార్డ్స్, శ్రీనివాస్, నారాయణ,విక్రమ్ రాజు, చిరంజీవి, ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాల ఆశ వర్కర్ లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరతకు,రైతుల కష్టాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం.

## -బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్.

**బయ్యారం, ఆగస్టు 23, (జర్ణలిస్టు వార్త)**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువుల సరఫరా,విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల, రైతులు ఇబ్బందుల్లో పడ్డారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాత గణేష్ విమర్శించారు .శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కష్టాలు తప్పడం లేదని, రైతు భరోసా, రుణమాఫీ హామీలతో పాటు, ఇప్పుడు ఎరువులకు కూడా తీవ్రమైన కరవు ఏర్పడిందని ఆరోపించారు. వ్యవసాయం కోసం అప్పులు తెచ్చినా, కనీసం ఒక ఎరువుల బస్తా కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు .రాష్ట్ర వ్యాప్తంగాఎరువుల లోటు ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని,ఇప్పటి వరకు కేంద్రం నుండి ఎంత యూరియా దిగుమతి చేశారో. బహిరంగ పర్చాలని,డిమాండ్ చేశారు. మార్కెట్లో కేవలం రూ. 266కు దొరకాల్సిన యూరియా బస్తా ధర ఇప్పుడు రూ.425కి రేటు పెరిగిందని,ఈ ధరల పెరుగుదలకు ఎవరు బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని నిలదీశారు.రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని అన్నారు.ప్రజలను మోసం చేస్తూ బీఆర్ఎస్ ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ కీ లేదని విమర్శించారు. నానో యూరియా కంపెనీలతో మే, జూన్ మాసంలో సంధి చేసుకొని, వ్యవ సాయ అధికారులతో రైతులకు పలు సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన చేశారని,యూరియా అనుకున్న స్థాయిలో యూరియా ఇండెంట్ పెట్టకుండా తాత్సారం చేసి, యూరియా కొరత కేంద్ర కారణం అంటూ చెప్పడం, దీనిపై ప్రశ్నించిన, బిఆర్ ఎస్ పార్టీ పై వాక్కులు చెవాకులు చేస్తున్నారని అన్నారు.అధికారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి, కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను తుంగలో తొక్కిందని విమర్శించారు.మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హయాంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు.6 గ్యారెంటీలో పేరుతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు లబ్దిదారులకు ఇస్తామన్న తులం బంగారం ఎక్కడికి పోయిందని, ఆసరా పెన్షన్ లు నాలుగు వేలకు పెంచుతామని చెప్పి ఏమైందని, ప్రశ్నించారు. వికాసం పథకం పేరుతో, కాంగ్రెస్. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలతో స్వయంగా ఉపాధి కల్పించుకుందామని ఆశించిన యువత ఒక్కసారిగా నిరాశ నిస్పృహలో ఉన్నారని అన్నారు.రాబోయే రోజుల్లో రైతులు,యువత తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# 9 తరగతి విద్యార్థి తయారుచేసిన భారతీయ అంతరిక్ష స్టేషన్... వర్కింగ్ నమూనా ఆవిష్కరణ..

**సత్తుపల్లి/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):**
సత్తుపల్లి పట్టణంలో శనివారం స్థానిక కేపీఆర్ గౌతమ్ పాఠశాల నందు విద్యార్థులకు అంతరిక్ష స్వరూపం, శాటిలైట్ విధానం, స్పేస్ స్టేషన్ నమూనా మొదలగు అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. భారత్ నిర్మిస్తున్నటువంటి భారతీయ అంతరిక్ష స్టేషన్ బి.ఏ.ఎస్ వర్కింగ్ నమూనాను పాఠశాల 9 వ తరగతి విద్యార్థి భూక్య హనీష్ కుమార్ ప్రాజెక్ట్ రూపంలో ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనలో అంతరిక్షంలో పరిశోధనలు చేస్తున్నటువంటి స్పేస్ స్టేషన్ నమూనా ఏర్పాటు చేసి విద్యార్థులకు దానిపైన అవగాహన కల్పించాడు. తనకు చిన్నతనం నుంచి అంతరిక్ష విషయాలపైన ఎంతో ఆసక్తి ఉండడం వల్ల దీనిపైన పరిశోధనలు మొదలు పెట్టానని తద్వారానే ఈ ప్రాజెక్టుని రూపొందించినట్లు హనీష్ తెలిపాడు. ప్రస్తుతం భారతదేశం తన సొంత స్పేస్ స్టేషన్ అంతరిక్షంలో నెలకొల్పడానికి అన్ని సన్నాహాలు చేస్తుందని 2028 వ సంవత్సరం కల్లా భారత్ కు అంతరిక్షంలో సొంత స్టేషన్ ఏర్పాటు జరగబోతుందని తద్వారా భారతదేశం తన సొంత శక్తితో అంతరిక్షంలో జరుగుతున్నటువంటి మార్పులు, రహస్యాలు అదేవిధంగా, శాటిలైట్ వ్యవస్థ భూగ్రహానికి ఏ రకంగా అనుసంధానం చేపడుతుంది? దానివల్ల మానవాళికి మరిన్ని ప్రయోజనాలు ఎలా చేకూర్చాలి అనే అంశాలపై సుదీర్ఘమైనటు వంటి చర్చను విద్యార్థుల ముందు ఉంచాడు. ఈ మనవాళ్ళకి సైన్స్ అండ్ టెక్నాలజీ రాబోయే రోజుల్లో అత్యంత



ముఖ్యమైన అంశంగా ఉండబోతుంది కాబట్టి విద్యార్థులు దానిపైన ఎక్కువ ఆలోచన చేయవలసిన అవసరం ఉంది అని తెలిపాడు. ఈ నమూనా తయారు చేయడానికి తనకి సుమారు రెండు నెలల సమయం పట్టిందని తక్కువ ఖర్చుతో మనం వాడి పారేసినటు వంటి వస్తువులతో ఈ నమూనాన్ని తయారు చేసినట్లు తెలిపాడు. భవిష్యత్తులో తను ఇస్రోకి సేవలు అందించాలని ఆశ పడుతున్నట్లు దానికి అనుగుణంగా కావలసిన సమాచారాన్ని, విషయాన్ని, అర్హతను పెంచుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ఇటువంటి విద్యార్థి పాఠశాలలో ఉండడం మాకు ఎంతో గర్వకారణం అని భవిష్యత్తులో భారత శాటిలైట్ అంతరిక్ష పరిశోధన సంస్థల్లోకి హనిష్ కుమార్ ఎదగాలని ఆకాంక్షించారు. దీని వెనక హనీష్ తల్లిదండ్రుల పాత్ర చాలా గొప్పదని ఆర్థికంగా స్థితి వంతులు కాకపోయినా కుమారుణ్ణి తనకు నచ్చిన రంగంలో ప్రోత్సహించడానికి స్తోమతకి మించి ఖర్చు పెడుతున్నట్లు, భవిష్యత్తులో ఈ దేశానికి సేవ చేస్తే చాలా సంతోషిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో కుంటుపడిన పరిపాలన వ్యవస్థను పునరుద్ధరించాలి....

## బిజెపి రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు.

**సత్తుపల్లి/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):**గ్రామాలలో కుంటుపడిన పరిపాలన వ్యవస్థను పునరుద్ధరించాలని
బిజెపి రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రవాసి యోజనలో భాగంగా సత్తుపల్లి మండలానికి విచ్చేసిన రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు , సత్తుపల్లి మండల అధ్యక్షులు సాలి శివ కృష్ణ ఆధ్వర్యంలో కిష్టాపురం,రేజర్ల ,కొత్తూరు గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకం అయ్యారు. గ్రామాలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసిల పదవీ కాలం ఎప్పుడో ముగిసినప్పటికీ ఓడిపోతామన్న భయంతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించటం లేదన్నారు .గ్రామాలలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, గ్రామాలలో పారిశుధ్యం అటకెక్కిందని, తాగునీటి వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాలకు రావలసిన నిధులన్నీ వ్యర్థమైపోతున్నాయని ఆయన అన్నారు. ప్రజలు తమ గోడును వెళ్ళబోసుకోవడానికి ప్రజాప్రతినిధులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి వెంటనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని సత్తుపల్లి భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి స్థానిక ఎమ్మార్వో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేయడం జరిగింది. అంతకు ముందు సత్తుపల్లి పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక నాయకులతో కలిసి నీళ్లతో కడిగి పూలమాలవేసి ఘన



నివాళి అర్పించడం జరిగింది. అంతేకాక రేజర్ల గ్రామంలో రైతులను కలుసుకోవడం జరిగింది. రైతులు తమకు యూరియా సకాలంలో అందటం లేదని వారి దృష్టికి తేవడం జరిగింది. దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాన్ని బదనాం చేయటానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతుందని యూరియాను దొంగతనంగా గోడౌన్స్ ల లో నిల్వచేసి చేసిన వారికి కొమ్ముకాస్తూ కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తుందని ఆయన అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ బండారాన్ని బయటపెడతామన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావలసిన ఎరువులను ఇవ్వాల్సిన దానికన్నా ఎక్కువనే సరఫరా చేస్తుందన్నారు. యూరియా కొరత అతి తక్కువ కాలంలోనే పరిష్కారం అవుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం దృష్టి కూడా తీసుకు వెళ్ళటం జరిగిందన్నారు. కేంద్రం రైతులను ఆదుకోవడానికి



ఎరువులపై అత్యధిక సబ్సిడీలు ఇవ్వటమే గాక, ప్రతి రైతుకు సంవత్సరానికి 6000 రూపాయలు ఇస్తుందని, అంతేగాక ప్రతి సంవత్సరం పంటలకు మద్దతు ధర పెంచడం జరుగుతుందన్నారు. కాబట్టి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షపాతి గానే వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు,టౌన్ అధ్యక్షుడు విజయ్, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ, జిల్లా స్టేట్ కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, మండల మాజీ అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్కే రహమతుల్లా మండల ఉపాధ్యక్షుడు ఎస్ కే సుభాని ,సత్యనారాయణ రెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణ స్వామి, టౌన్ ప్రధాన కార్యదర్శి శివ యాదవ్, కార్యదర్శి కార్తీక్, సీనియర్ నాయకులు చీకటి వసంతరావు, మేరుగు శేషగిరిరావు, దారావత్ రామారావు కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఈసారైనా నిఘానేత్రాలపై దృష్టి సారించేనా...?

**వర్ధన్నపేట/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట మండల కేంద్రంలోని సుమారు 18 గ్రామ పంచాయతీలు ఉండగా మొత్తం దాదాపు అన్ని గ్రామాల్లో సుమారు ఐదు కెమెరాలు ఉన్నాయి అయితే పోలీస్ స్టేషన్ పరిధిలో మెయిన్ రోడ్డు పై ఉన్న సిసి కెమెరాలు తప్ప మిగతా సీసీ కెమెరాలు ఇంతవరకు పనిచేయటం లేదు ఇదివరకు 9 నెలలు విధులు నిర్వహించిన ఎస్సై సీసీ కెమెరాలు పై కనీసం దృష్టి సారించకపోవడంతో వాటిని పట్టించుకునే వారే కరువైనారు. మొత్తం దాదాపు సీసీ కెమెరాలు 70 ఉండగా మెయిన్ రోడ్డు మీద ఉన్న 30 కెమెరాలు మాత్రం ఇప్పటికే పని చేసేటివి. అందులో భాగంగా మండలంలోని ఎంట్రీ ఎగ్జిట్ ఉప్పరపల్లి క్రాస్ వద్ద మూడు ఉండగా ఒకటి పని చేసేది ఇల్లంద గ్రామంలో నాలుగు సీసీ కెమెరాలు తెలంగాణ నుండి తండా వైపు వెళ్లే దగ్గర రెండు కెమెరాలు. ఇల్లందు నుండి కాకిరాలపై వైపు వెళ్లే దగ్గర రెండు. కడారి గూడెం గ్రామం వద్దకు వెళ్లే దగ్గర రెండు కెమెరాలు ఉండేవి. రాండం తండా దగ్గర మూడు. వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్లో నాలుగు సీసీ కెమెరాలు బిరంగడ్డ వద్ద రెండు సీసీ కెమెరాలు డిసి తండా వద్ద రెండు సీసీ కెమెరాలు వర్ధన్నపేట నుండి తిరుమల పెల్లి వద్దకు వెళ్లే దారిలో గొబ్బెటి తండా వద్ద రెండు సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ వద్ద రెండు సీసీ కెమెరాలు, కొత్త బస్టాండ్ వద్ద రెండు సీసీ కెమెరాలు దమ్మన్నపేటలో 18 ప్రభుత్వం సీసీ కెమెరాలు పెట్టించక 6 సీసీ కెమెరాలు పోలీసుల ప్రోత్సాహంతో నిర్మాణం చేశారు. ఇలా ప్రతి గ్రామంలో పోలీసులు సీసీ కెమెరాలు నిర్మాణం చేయడంలో ముందు వరుసలో






నిలిచేవారు. నేను సైతం సీసీ కెమెరాలు.. కమ్యూనిటీ సీసీ కెమెరాలు కలిపి దాదాపు 100 నుంచి 120 సీసీ కెమెరాలు పనిచేసేటివి. ప్రవీణ్ ఎస్ఐ విదులు నిర్వహించే సమయంలో దాదాపు నేర నియంత్రణ భాగంలో ప్రతి గ్రామంలో ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించిన సంగతి విధితమే. తదుపరి వర్ధన్నపేటలో విధులు నిర్వహించిన ఎస్సై సీసీ కెమెరాల పనితీరు పై దృష్టి సారించలేకపోయారు. సిసి కెమెరాల ద్వారా పట్టుకున్న కేసులు చాలానే ఉన్నప్పటికీ అందులో భాగంగా కడారి కూడా గ్రామానికి చెందిన వ్యక్తి వృద్ధురాలు వద్ద నుంచి స్కూటీపై డబ్బులు ఎత్తుకెళ్లిన విషయం సీసీ కెమెరాల ఆధారంగా దొంగను పట్టుకొని డబ్బులను బాధితురాలు కప్పగించిన విషయం. ఇలా చోరీలు జరిగిన కేసుల్లో సిసి కెమెరాల ఆధారంగానే పట్టుకున్నారు. నూతనంగా వచ్చిన ఎస్ఐ వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కు సూపరి చితుడై ఎస్సై ఐనా
సీసీ కెమెరాలపై దృష్టి సారించి నేర నియంత్రణ చేస్తారో లేదు అన్న విషయంపై వర్ధన్నపేట మండలంలో చర్చ కొనసాగుతుంది.

# విద్యార్థులకు ప్రాథమిక దశనుండే నాయకత్వ లక్షణాలను తెలపాలి

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి





**వర్ధన్నపేట/ఆగస్టు 23(జర్నలిస్ట్ వార్త):**విద్యార్థులకు ప్రాథమిక దశనుండే నాయకత్వ లక్షణాలను తెలపాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం (సీబీఎస్ఇ) లో వేడుకగా నిర్వహించినటువంటి కెప్టెన్స, వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. గ్రీన్ డే కార్నివల్ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.

విద్యార్థులకు పలు విషయాల పట్ల సమగ్రమైన అవగాహన ఉండాలని ముఖ్యంగా సమాజంలో నిర్వర్తించవలసినటువంటి వివిధ బాధ్యతలను విద్యార్థులకు తెలియని చేయవలసిన అవసరం చాలా ఉన్నదని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థికి విద్యతో పాటు నైతికల విలువను పట్ల విస్తృతంగా అవగాహన కల్పించి జాగృతం చేయాలని వారు సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు కష్టపడి ప్రణాళికల ద్వారా విజయాన్ని నమోదు చేసి మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థుల్లో నాయకత్వపు లక్షణాలను పెంపొందించడమే లక్ష్యంగా ప్రతి విద్యా సంవత్సరంలో వివిధ విభాగాల ఆయన లక్ష్య ఎ తేజస్ ఎ సరస్ ఎ ధ్రువ కెప్టెన్లు, వైస్ కెప్టెన్స్ లకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ద్వారా ఎన్నుకోబడినటువంటి క్యాప్టెన్స్ వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని చాలా గొప్పగా నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు.




ప్రమాణస్వీకారోత్సవంలో భాగంగా నేడు ఈ కార్యక్రమాన్ని చాలా గొప్పగా నిర్వహించడం పాఠశాల సాంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనం అని చెప్పారు.

**అల్ఫోర్స్ హై స్కూల్ (సీబీఎస్ఈ) లో ఘనంగా కెప్టెన్ వైస్ కెప్టెన్స్ ప్రమాణస్వీకారోత్సవం**

ధ్రువ హౌస్ కెప్టెన్ గాసిహెచ్ రిషిక
లక్ష్య హౌస్ కెప్టెన్ : ఎం అక్షిత
సరస్ హౌస్ కెప్టెన్ : వి సన్నిజా రెడ్డి
తేజస్ హౌస్ కెప్టెన్: బి హరిప్రియా
లను ఘనంగా సన్మానించారు.

**గ్రీన్ డే ఉత్సవాలు**

చిన్నారులకు వివిధ రంగుల పట్ల అవగాహన కల్పించడంతోపాటు రంగుల ఆధారంగా వివిధ రకాలైన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వారిలో నూతన ఉత్సాహం పెరుగుతుందని చెప్పారు.వార్షిక ప్రణాళికలో భాగంగా ప్రీ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు నేడు గ్రీన్ డే ను చాలా ఘనంగా నిర్వహించడం జరిగినది వారు చెప్పారు గ్రీన్ డే ఉత్సవాలలొ భాగంగా పాఠశాలను వివిధ ఆకుపచ్చ వస్తువులతో అందంగా అలంకరించి వేడుకకు మరింత మన్న తెచ్చారు . వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నాటికలు, ఆలపించిన పాటలు ఆలోచింపచేసాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# యూరియా కొరతపై కేంద్ర,రాష్ట్రాల హైడ్రామా

## రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం -మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్,ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):**
:రైతు ప్రయోజనాలు పక్కన బెట్టి, ఎరువుల కొరత విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రామాకు తెరతీసాయని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. యూరియా కొరత తీర్చడంపై దృష్టి పెట్టడం మానేసి, తమ తప్పు లేదన్నట్లు- చేతులు దులుపుకోవడం సిగ్గుచేటన్నారు. 'దేశంలో యూరియా కొరత లేదని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కేంద్రం ఇవ్వడం లేదంటున్నారు. వీరద్దరిలో ఎవరు నిజం? ఎవరు అబద్ధం? ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమా? లేక రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమా' అని హరీశ్ రావు నిలదీసారు. దేశవ్యాప్తంగా 143 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే, అందుబాటు లో



183 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నాయని, ఇప్పటికే 155 లక్షల మెట్రిక్ టన్నులు విక్రయించామని కేంద్రం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు. ఇదే విధంగా, ఉఆ 45 లక్షల టన్నుల అవసరానికి 49 లక్షల టన్నులు అందుబాటు-లో ఉన్నాయని, కఔ 58 లక్షల టన్నుల అవసరానికి 97 లక్షల టన్నులు అందుబాటు-లో ఉన్నాయని కేంద్రం తెలిపిందని తెలిపినట్లు- గుర్తు చేసారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు నిజమైతే, రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వమే తప్పిదానికి బాధ్యత వహించాలన్నారు. దేశం మొత్తంలో ఎరువుల కొరత లేకపోయినా, తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు పడుతుండటం రేవంత్ సర్కారు నిర్లక్ష్యాన్ని చూపుతుందని విమర్శించారు. రైతులను మోసం చేయడం మానేసి, తక్షణమే అవసరమైన ఎరువులు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# నిత్యపెళ్లి కొడుకు ఆ కానిస్టేబుల్

# వరుసగా ఐదు పెళ్లిళ్లు చేసుకున్న ఘనుడు

## ఓ మైనర్ బాలిక ఉండడంతో బయటపడ్డ వ్యవహారం -పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసిన పోలీసులు

**సూర్యాపేటఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):**
సూర్యాపేట జిల్లాలో నిత్య పెళ్లికొడుకుగా చలామణి అవుతున్న కానిస్టేబుల్ కృష్ణంరాజుపై సూర్యాపేట గ్రామిణ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నడిగూడెం పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అతడు వరుసగా నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడని, అందులో మూడో వివాహం ఏడాది క్రితం సూర్యాపేట మండలానికి చెందిన పదోతరగతి బాలికతో జరిగినట్లు- ఇటీ-వల వెలుగు చూసింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ నరసింహ స్పందించి వారం రోజుల క్రితం కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. అతడి వృత్తి కానిస్టేబుల్ కానీ, మరోవైపు అతడో నిత్య పెళ్లి కొడుకు. ఓ మైనర్ అమ్మాయితో పాటు- నలుగురిని పెళ్లి చేసుకున్న అతను మరో పెళ్లికి సిద్ధమయ్యాడు. దీంతో అతనిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. సూర్యాపేట జిల్లాలోని నడిగూడెం పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ కృష్ణంరాజు (40)ని ఇటీవల సస్పెండ్ చేశారు. ఇప్పటివరకూ అతను ముగ్గురు మహిళలుతో పాటు- మైనర్ బాలికను కూడా వివాహం చేసుకున్నాడని.. ఐదో పెళ్లికి సిద్ధమయ్యాడని
పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికను పెళ్లి చేసుకున్నట్లు-





విచారణలో తేలింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పి నరసింహ వెంటనే కృష్ణంరాజుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. మైనర్‌ను వివాహం చేసుకున్న ఘటనపై శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. కానిస్టేబుల్ వివాహం చేసుకున్న బాలిక వయసు 13ఏళ్లు కావడంతో ఆమె తల్లి నుంచి ఫిర్యాదు తీసుకుని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు- గ్రామిణ ఎస్సై బాలునాయక్ తెలిపారు. చివ్వెంల మండలానికి చెందిన కృష్ణంరాజు గతంలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన సమయంలో ఇసుక వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు- ఆరోపణలు రావడంతో సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత నడిగూడెం ఠాణాలో నియమించగా ప్రస్తుతం సూర్యాపేట కలెక్టరేట్‌లో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు.

# నూతన ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు




**వర్ధన్నపేట/ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సై సాయిబాబు ను శనివారం బిఆర్ఎస్ నాయకులు కలిసి శాలువాలతో సన్మానం చేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ.కుమారస్వామి, మాజీ ఎంపీపీ అన్నమనేని.అప్పారావు, మాజీ జెడ్పీటీసీ మార్గం బిక్షపతి,మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ.గోపాల్ రావు,మాజీ దేవస్థాన చైర్మన్ ఏరుగొండ వేణుగోపాలరావు,నల్లబెల్లి ఎంపీటీసీ దుగ్యాల జ్యోతి మాధవరావు, మాజీ సర్పంచ్ మాలోతు.స్వరూప వెంకన్న,వార్డు సభ్యులు పిట్టల రాజు,ముత్యాల సంజీవ,యాకయ్య, రాకేష్,లింగయ్య,దుప్పెల్లి.రమేష్ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలి...

## కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి

**అనంతగిరి: ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):**
దేశవ్యాప్తంగా యూరియా సమస్య ఉందని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఒక పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని వారు తీవ్రంగా ఖండించారు. కేవలం తెలంగాణలోనే సమస్య ఉందనడం సరికాదని అన్నారు. అనంతగిరి మండల బిఆర్ఎస్ నాయకులు పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి తెలుసుకొని మాట్లాడాలని హితావు పలికారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయరని మండిపడ్డారు. అసత్య తప్పుడు ఆరోపణలతో రాజకీయాలు చేయాలనుకుంటే మండల రైతన్నలకు తెలుసని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల యూరియా బస్తాల కోట తగ్గించి రైతులను



ఇబ్బందులకి గురిచేస్తుందని మండిపడ్డారు. రైతన్నలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు గాడి తప్పిందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఖమ్మంలో రైతులను సంకెళ్లు వేసి తీసుక వెళ్లిన చరిత్ర మర్చిపోయారా అని చెప్పారు. మీ ప్రభుత్వ హయాంలో రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. లేదంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని చెప్పారు.

# హైదరాబాద్ ఓ మంచి డెస్టినేషన్

## ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌కి కెటిఆర్ ఆఫర్

హైదరాబాద్,**ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):**ఓపెన్ ఏఐ తన కార్యకలాపాలను హైదరాబాద్‌లో ప్రారంభించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా కోరారు. ఇటీవల ఆ కంపెనీ సీఈవో శామ్ అల్ట్‌మన్ భారత్‌లో కార్యాలయం ఏర్పాటు- చేస్తామని తెలిపారు. సెప్టెంబర్‌లో ఇక్కడ పర్యటిస్తామన్నారు. ఈక్రమంలో కేటీఆర్ ఆయనకు స్వాగతం పలికారు. భారత్‌కు హైదరాబాద్‌ను గేట్‌వేగా అభివర్ణించారు. ఓపెన్ ఏఐ లాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రమని పేర్కొన్నారు. తన కార్యకలాపాలు ప్రారంభించడానికి హైదరాబాద్‌లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ నుంచి భారతదేశ కార్యకలాపాలను ప్రారంభించాలని ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌కి ఆయన విజ్ఞప్తి చేశారు. భారత దేశంలో త్వరలో కార్యాలయం ఏర్పాటు చేస్తామని చెప్పిన క్షూఆఒ ఈఊక్ష సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నుంచి కంపెనీ కార్యకలాపాలు ఏర్పాటు- చేయాలని ఎక్స్ వేదికగా కేటీఆర్ కోరారు. వచ్చేనెల భారత్‌లో పర్యటిస్తున్నానని తెలిపిన సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నగరానికి కేటీఆర్ స్వాగతం పలికారు. హైదరాబాద్‌ను భారతదేశానికి సరైన ప్రవేశ ద్వారంగా,అలాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రంగా అభివర్ణించారు. ఈ నగరం భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందని, తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ వంటివి ఉన్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ ఇప్పటికే మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, మెటా, ఆపిల్, క్వాల్‌కామ్ లాంటి అనేక గ్లోబల్ టెక్ దిగ్గజాలకు కేంద్రంగా మారిందని, ఇక్కడ సాంకేతిక, స్టార్టప్ రంగాలలో అపారమైన ప్రతిభ ఉందని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంగా తెలంగాణ ప్రభుత్వం, భారతదేశానికి ఆఒ రాజధానిగా రాష్ట్రం మారడానికి అనేక సాహసోపేతమైన చర్యలు తీసుకుందని వివరించారు.

# అధికార లాంఛనాలతో సురవరం అంత్యక్రియలు

## అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,**ఆగస్టు23(జర్నలిస్ట్ వార్త):)**:సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఈ ఆదేశాలను అమలు చేయాలని దానికి సంబంధించిన ఏర్పాట్లు- చేయాలని సిఎస్‌ను సిఎం రేవంత్ ఆదేశించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం సుధాకర్ రెడ్డి గచ్చిబౌలి కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. నేడు మధ్యాహ్నం సురవరం భౌతికకాయానికి అధికారం లాంఛనాలతో గౌరవ సూచకంగా అధికారులు నివాళ్లు అర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డితో పాటు- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయయుడు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిసింది.

